క్లుప్తంగా

ఘనంగా పోలిపల్లి అమ్మవారికి పూజలు


ప్రత్యేక అలంకరణలో పోలిపల్లి అమ్మవారు

మాడుగుల రూరల్ : మాడుగుల పట్టణంలో గల నవర వీధిలో శ్రీ పోలి పల్లి అమ్మవారికి నిత్య పూజలు చేస్తున్నారు. ఈ శ్రావణ మాసంలో అమ్మ వారికి భక్తులు పూజ సామాగ్రిని సమకూర్చారు. మంగళవారం అమ్మ వారిని ప్రత్యేకంగా అలంక రించారు. ప్రతి ఆది, మం గళవారాల్లో అమ్మవారికి పూజలు చేస్తున్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమం వాయిదా

రావికమతం : స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం జరగాల్సిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక కార్యక్రమం వాయిదా పడి నట్టు ఎంపీడీవో వెంకన్నబాబు మంగళవారం తెలిపారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాంలో పలువురు ఫిర్యాదు చేస్తున్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో వాటిని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి రావికమతం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. అయితే కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా ఆ కార్యక్ర మాన్ని వచ్చే వారానికి వాయిదా వేశామని తెలిపారు.

80 మందికి ఉచిత వైద్య పరీక్షలు

మాడుగుల రూరల్: మండలంలో జి. అగ్రహారం గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా 80 మం దికి వైద్య సేవలు అందించారు. వడ్డాది ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఈ గ్రామం లో వడ్డాది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి మౌనిక బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశా రు. ఎంఎల్‌హెచ్‌పి భవానీ, ఏఎన్ఎం గౌరీ, 104 సిబ్బంది భార్గవ్, గంగాధర్, ఆశ కార్యకర్త లు పాల్గొన్నారు.

వీరనారాయణంలో ఫ్యామిలీ ఫిజీషియన్


కార్యక్రమంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి శివప్రసాదు పాత్రుడు

మాడుగుల రూరల్ : ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వీరనారాయణం గ్రామంలో మంగళవారం వైద్య సేవలు అం దించారు. కె.జె.పురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎల్. శివప్రసాదుపాత్రుడు 110 మంది రోగులను పరీక్షించారు. బీపీ, సుగర్, వ్యాధిగ్ర స్తులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచి తంగా అందజేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల ను, ఎంపీపీ హైస్కూల్లో విద్యార్థులను పరీక్షిం చారు. దీర్ఘకాలిక రోగులను వారి ఇళ్లకు వెళ్లి పరీక్షించి, ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఇందిర, ఏఎన్ఎం కె.రమణమ్మ, ఆరోగ్య సహాయకుడు పి.శంక రావు, ఎంఎల్‌హెచ్‌పీతో పాటు ఆశ కార్యకర్త లు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడిగా సాగర్

చోడవరం రూరల్: అనకాపల్లి జిల్లా బీసీ సం క్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా చోడవరానికి చెందిన మారిశెట్టి సాగర్ నియమి తులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసాని శంకరరావు మం గళవారం సాగర్‌కు నియామకపత్రాన్ని అంద చేశారు.

రేపటి నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

అనకాపల్లిటౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జీఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 14 నుంచి నిర్వహించను న్నట్టు మండల కో ఆర్డినేటర్ ఎస్.వి. నరసిం హం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 14 ఉదయం 8.30 గంటల్లోపు తమ పేర్లను నమోదు చేసు కోవాలని సూచించారు. 14న జీవీఎంసీ పెద్ద హైస్కూల్లో వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, 15న జీవీఎంసీ గవరపాలెం చిన్నహైస్కూల్లో ఖోఖో, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, 16న ఎన్టీఆర్ క్రీడామైదానంలో బాల్ బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ క్రీడాపోటీలకు ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 9247150037 మొబైల్ నంబర్లో సంప్రదించాల్సిందిగా కోరారు.

రూ.1.50 కోట్లతో తారు రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులు చేపట్టిన దృశ్యం

రావికమతం: రావికమతంలో రూ.1.50 కోట్లతో నిర్మిం చ తలపెట్టిన తారు రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభం అయ్యాయి. నర్సీపట్నం-భీ మునిపట్నం రహదారిలో రోలుగుంట మండలం వెలంకాయ పాలెం నుంచి చోడవరం మండలం గంధ వరం వరకూ రూ.104 కోట్లతో విస్తరణ పనులు చేప ట్టిన సంగతి తెలిసిందే. అయితే సదరు కాంట్రాక్టర్ పనుల్లో ఎడతెగని జాప్యం చేస్తూ వచ్చారు. దీంతో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేయడంతో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ సమస్యను ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి దృష్టికి తీసుకువె ళ్లారు. ఈ నేపథ్యంలో డిసెంబరు లోగా పనుల పూర్తికి కాంట్రాక్టరు హామీ ఇచ్చారు. అయితే రావికమతం, కొత్తకోట, రోలుగుంట వంటి ముఖ్యమైన గ్రామాల్లో సిమెంటు, తారురోడ్డుతో పాటు డ్రైనేజీల నిర్మాణానికి రూ.12.5 కోట్ల నిధులను విప్ ధర్మశ్రీ ప్రత్యేక గ్రాం టుగా మంజూరు చేయించారు. ఆ నిధుల్లో రావికమ తంలో రూ.కోటి 40 లక్షలు మంజూరు కావడం టెండర్ కూడా పూర్తవ్వడంతో మరో కాంట్రాక్టర్ ఆ పనులను మంగళవారం ప్రారంభించారు.

‘జగనన్నకు చెబుదాం’ ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయొద్దు

నర్సీపట్నం ఆర్డీవో జయరామ్


రికార్డులను పరిశీలిస్తున్న నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయరామ్

నాతవరం : ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, యుద్ధప్రతిపాదికన పరి ష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటా యని నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయ రామ్ అన్నారు. ఆయన మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించి తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్‌నాయుడుకు పలు సూచనలు చేశారు. తర్వాత వీఆర్వోలు సిబ్బందితో సమీక్ష నిర్వహిం చారు. ఓటర్ల సర్వేకు సంబంధించి పలు విషయా లపై చర్చించి ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాల న్నారు. తప్పు చేస్తే సంబంధిత పోలింగ్ బూత్ అధి కారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంద న్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న భూ రీసర్వేను వేగవంతం చేయాలని ఆదే శించారు. ఇంతవరకు సర్వే చేసిన రెవెన్యూ గ్రామాల్లో రైతులకు ఇ-పాస్‌పుస్తకాలు పంపిణీ జర గాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ మండ లంలో 1/70 యాక్టు పరిధిలో రెవెన్యూ ఫిర్యాదు లపై ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లగా, వాటిని కలెక్టరు, జాయింట్ కలెక్టరు ఆదేశాల ప్రకారమే పరిష్కారం చేయాల్సి ఉంటుందని తెలిపారు.

నాణ్యత లేని పశుదాణా విక్రయిస్తే చర్యలు

• ఏడీ చిట్టినాయుడు


మాడుగుల పశుదాణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న చిట్టినాయుడు

మాడుగుల : నాణ్యత లేని పశు దాణా విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక పశువైద్యశాఖ సహాయ సంచాలకుడు వి.చిట్టినా యుడు అన్నారు. మంగళవారం స్థానిక గ్రోమోర్ పశుదాణా విక్రయ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. దాణా బస్తాలపై ఉన్న మోతాదు ప్రకారం ప్రొటీన్, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, తేమశాతం ఉన్నదీ, లేనిదీ శాంపిళ్లు తీసి విశాఖలోని ల్యాబ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే నెల నుంచి గ్రామాల్లో వైద్య శిబిరాలు

డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి


రోలుగుంట పీహెచ్‌సీ సిబ్బందితో సమావేశమైన డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి

రోలుగుంట: వచ్చే నెలలో జగనన్న సురక్షలో భాగం గా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయను న్నట్టు డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి అన్నారు. స్థానిక పీహెచ్‌సీని మంగళవారం మధ్యాహ్నం ఆమె సందర్శించారు. ఇక్కడ వైద్యులు ధనలక్ష్మి, శ్రావణిని అడిగి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు, వారికి అందుతున్న సేవలు, సిబ్బంది విధులపై ఆరా తీశారు. తరవాత ఆమె సిబ్బందితో సమావేశ మయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల గురించి చర్చించారు. దీనిలో భాగంగా ఈ నెల 15 నుంచి ఇంటింటా సిబ్బంది తిరిగి ఏఏ రోగాల వారు న్నారు అన్న విషయాలు విధిగా నమోదు చేసుకొని నివేదికలు తయారు చేసి ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. అనంతరం ఆమె విలేక రులతో మాట్లాడుతూ వచ్చే నెలలో గ్రామస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో కృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ సాజహాన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న పీడీ అనంతలక్ష్మి, అధికారులు

నర్సీపట్నం : రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఆర్డీవో కార్యాలయం లో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని 15 పోస్టులకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఇంటర్వ్యూ కమిటీ సభ్యు లైన ఐసీడీఎస్ పీడీ కె.అనంతలక్ష్మి, జిల్లా అదనపు వైద్యాధికారి జ్యోతి, ఆర్డీవో కార్యాలయ ఏవో సూర్య నారాయణ ఇంటర్వ్యూలు నిర్వహించారు. నర్సీప ట్నం, రావికమతం, గొలుగొండ, నక్కపల్లి, వి.మా డుగుల మండలాల్లో రెండు అంగన్‌వాడీ కార్యక ర్తలు, 13 ఆయా పోస్టులకు నిర్వహించిన ఇంట ర్వ్యూలకు 44 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు.

తప్పుల్లేని ఓటరు జాబితా సిద్ధం

• అనకాపల్లి డివిజన్ ఆర్డీవో చిన్నికృష్ణ


మాట్లాడుతున్న అనకాపల్లి డివిజన్ ఆర్డీవో చిన్నికృష్ణ

సబ్బవరం: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇం టింటికీ వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి చేశామ ని, తప్పులు లేని పరిపూర్ణమైన ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నట్టు అనకాపల్లి డివిజన్ ఆర్డీవో చిన్నికృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లా డారు. అక్టోబర్ 17వ తేదీ నాటికి డ్రాఫ్ట్ ఓటర్ల జాబి తాను ప్రదర్శిస్తామన్నారు. అనంతరం నెల రోజుల పాటు అభ్యంతరాలు స్వీకరించి సరి చేస్తామని చెప్పారు. జనవరి 5న తుది జాబితా ప్రదర్శిస్తామ న్నారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వోలు నిర్వహించిన సర్వేలో మరణించిన, ఇల్లు మారిన, డూప్లికేట్ ఓట ర్లను గుర్తించామన్నారు. ఇకపై జీరో డోర్ నంబర్లు కనిపించకుండా సమగ్రంగా సర్వే నిర్వహించినట్టు వివరించారు. ఇప్పటి వరకు జనవరి 1న మాత్రమే ఓటరు నమోదు ప్రక్రియ జరిగేదని, ఇకపై జనవరి 1తో పాటు ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1న కూడా నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. 17 నుంచి 18 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన యువతీ, యువకులు భావి ఓటర్లుగా నమోదు చేయించుకుం టే 18 సంవత్సరాలు నిండిన తరువాత ఆటోమేటి క్‌గా ఓటు హక్కు పొందవచ్చునన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జగనన్న చెబుతాం కార్య క్రమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని వీఆర్వో స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామ న్నారు. అనకాపల్లి డివిజన్ పరిధిలో మొదటి దశలో 93 గ్రామాల్లో సమగ్ర రీసర్వే పూర్తి చేశామన్నారు. రెండో దశలో 123 గ్రామాలకు ఇప్పటికే 90 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందన్నారు. మూడో విడ తలో మరో 68 గ్రామాల్లో రీసర్వే ప్రారంభిస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ బి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

• నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం : ఓటరు సర్వేను పారదర్శకంగా నిర్వ హించాలని అధికారులకు సూచించారు. మంగళ వారం తన కార్యాలయంలో ఇంటింటా ఓటరు సర్వే ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాలుగు మండలాలకు చెందిన తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదే శానుసారం ప్రతి వారం సమావేశం నిర్వహిస్తున్నా మన్నారు. రాజకీయ నాయకులు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని సర్వే చేయాలన్నారు. బూత్ లెవల్ అధికారులను సమన్వయం చేసుకుని తహసీల్దార్లు సర్వే త్వరతగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ


తేగాడ ఆదర్శ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను అందిస్తున్న స్పందించే హృదయం ప్రతినిధులు

కశింకోట: పర్యావరణ హిత వినాయక చవితి ఉత్స వాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తేగాడలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.మార్తా తిలకం కోరారు. స్పందించే హృదయం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మట్టి వినాయకుడు-పర్యావరణ పరిరక్షణ అంశంపై అవ గాహన కల్పిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సుమారు 300 మంది విద్యార్థులకు ఉచి తంగా మట్టి వినాయక విగ్రహాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినా యక ప్రతిమలను పూజించి, జలాశయాల్లో నిమ జ్జనం చేయడం వల్ల సారవంతమైన మట్టి నీటి ప్రవా హంతోపాటు కొట్టుకుపోయి పంట పొలాల్లోకి చేరు తుందన్నారు. దీంతో పంటలు బాగా పండటంతో పాటు, నీరు కలుషితం కాదన్నారు. సంస్థ సభ్యుడు కాకి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలోని పాఠ శాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించి, మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందిస్తా మన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలైన బి.రేవతి, ఎస్.హారీష్‌రాజ్, ఎ.హేమలతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.లక్ష్మి, ఉపాధ్యాయులు ఎస్.రాజేశ్వరి, ఆర్.సింహా చలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అతిథి ఉపన్యాసక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మాడుగుల : స్థానిక జూనియర్ కళాశాలలో ఒకే షనల్ అతిథి ఉపన్యాసక పోస్టుల భర్తీకి అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ లోపు తమ ఒరిజినల్ సర్టిఫికే ట్‌తో హాజరు కావాలని జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ పి. శిరీషారాణి అన్నారు. అభ్యర్థులు బీటెక్, లేదా బీఈలో మెకానికల్ ఆటోమొబైల్ ఇంజినీరిం గ్‌లో 55 శాతం ఉత్తీర్ణత ఉన్నవారు స్వయంగా కళాశాలలో దరఖాస్తు అందజేయాలన్నారు. ఎంపికై న అభ్యర్థులు ఒకేషనల్ గ్రూపులో గెస్ట్ లెక్చరర్‌గా పని చేయవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

సంప్రదాయ నృత్యాలకు ప్రతీక భరత నాట్యం


భరత నాట్యం అనంతరం చిన్నారులతో ఆలయ కమిటీ సభ్యులు

అనకాపల్లిటౌన్: సంప్రదాయ నృత్యాలకు భరతనా ట్యం ప్రతీక అని గౌరీ పంచాయతన దేవాలయ అధ్యక్షుడు బొడ్డేడ సన్యాసిరావు అన్నారు. శ్రావణ మాస ఆఖరి మంగళవారం సందర్భంగా ఆలయ ఆవరణలో 40 మంది చిన్నారులతో భరత నాట్య ప్రదర్శన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. చిన్న ప్పటి నుంచే పిల్లలకు శాస్త్రీయ నృత్యంలో తర్ఫీదునిచ్చేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఆల యంలోని గౌరీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా చిన్నారుల భరతనా ట్యం ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, సభ్యులు ఏఎల్ఆర్ నర్సింగ రావు, పెంటకోట ఉమామహేశ్వరరావు, పెంటకోట బాలకృష్ణ, అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ, ఆలయ సిబ్బంది ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యూబీఏ ఇంటింటా సర్వేలో డైట్ విద్యార్థులు


యూబీఏలో భాగంగా ఇంటింటా సర్వే చేస్తున్న విద్యార్థులు

అనకాపల్లిటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉన్నత్ భారత్ అభియా న్(యూబీఏ) కార్యక్ర మాన్ని డైట్ కళాశాల దత్తత తీసుకున్న అక్కిరె డ్డిపాలెం, కేటీవీ పాలెం, బట్లపూడి, రేబాక, శం కరం గ్రామాల్లో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూబీఏ ప్రొగ్రాం కో ఆర్డినేటర్ భీశెట్టి పావని మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికీ సందర్శించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నామన్నారు. ప్రధానంగా రహదారులు, తాగునీరు, కాలుష్య సమస్యలపై ప్రజలను ఆరా తీసినట్టు పేర్కొన్నారు. అక్షరాస్యత, ప్రతి గృహంలో పని చేసే వారి వివరాలను సేకరించామన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి నోచుకోని గ్రామాలను గుర్తించి అక్కడ నివసిస్తున్న ప్రజల్లో సాంకేతికతపై అవగాహన పెంచి, వారి అభివృద్ధికి తోడ్పడడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్షతో ఎంతో మేలు


పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు : రైతులకు శాశ్వతంగా మేలు చేసేం దుకు జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్ర మాన్ని సీఎం జగన్ అమలు చేసినట్టు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. కె.కోటపాడు సచివాలయం లో మంగళవారం భూ సర్వే కార్యక్రమంలో పూర్తయిన రైతులకు మంజూరు అయిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ జగన్‌మోహన్ మాట్లాడుతూ గతంలో రైతుల భూముల ఆన్‌లైన్‌లో ఎన్నో సమస్యలు వేధించేవని అన్నారు. రైతుల సమస్యలను గుర్తించిన సీఎం జగన్ రైతాంగానికి మేలు చేసేందుకు కష్టతరమైన భూసర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ యంత్రాగంతో జరిపించినట్టు తెలిపారు. తద్వారా రైతులకు ప్రస్తుతం పాస్ పుస్తకాలను అందించే కార్యక్రమాన్ని జరుపుతున్నట్టు ఎంపీపీ జగన్‌మోహన్ తెలిపారు. కె.కోటపాడులో 980 ఎకరాల భూమిని రీసర్వేను జరిపి 1008 మంది రైతులకు పాస్ పుస్తకాలను అం దిస్తున్నట్టు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానకి తెలి పారు. వీఆర్వో అనంత్, పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్ పాల్గొన్నారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’ను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న పీహెచ్‌సీ వైద్యాధికారి లలిత, ఎంపీడీవో సుబ్బలక్ష్మి, తహసీల్దార్ లక్ష్మి

దేవరాపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య సిబ్బంది, ఇతర శాఖల అధికార్లు సమష్టిగా కృషి చేయాలని దేవరాప ల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్. లలిత కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో స్థానిక ఎంపీడీవో సిహెచ్.సుబ్బలక్ష్మి, తహసీల్దార్ ఎం .లక్ష్మి, ఇంచార్జ్ ఈవోపీఆర్డి జి. సంతోషి నళిని సమక్షం లో పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్ఎంలతో సమ న్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంపై 15 రోజులుగా ముందుగా వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవ గాహన కల్పిస్తారన్నారు. అనంతరం ఆరోగ్య సర్వే చేపడతారన్నారు. ఈ నెల 30 నుంచి వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలందిస్తామన్నారు.

విస్తారంగా మిరప సాగు


సింగన్నదొరపాలెంలో సాగులో ఉన్న మిరప పంట

కె.కోటపాడు : మిరప పంటను మండలంలో పలు గ్రామాల్లో రైతులు విస్తారంగా సాగు చేపడుతు న్నారు. ప్రధానంగా ఈ పంట సాగుకు నీటి వసతి అనువుగా ఉన్న పొలాలు అనుకూలం. పంటకు అవసరమైన సమయాల్లో నీటి తడులను అందిం చాల్సి ఉన్నందున నీటి వసతి ఉన్న పొలాల వద్ద రైతులు మిరప పంటను సాగు చేస్తుంటారు. తక్కువ పెట్టుబడితో స్వల్పకాలంలో మిరప పంట సాగువల్ల లాభాలను సాధించవచ్చునని సాగు రైతులు తెలుపుతున్నారు. ఇటీవల కాలంలో అడ పాదడపా కురుస్తున్న వర్షాలు కూడా పంటకు మేలు చేయనున్నట్టు రైతులు తెలుపుతున్నారు. సిం గన్నదొరపాలెం, పిండ్రంగి, గవరపాలెం, డి.అగ్ర హారం, లంకవానిపాలెం, మర్రివలస, శృంగవరం, పాతవలస, కె.కె.అగ్రహారం, కె.సంతపాలెం గ్రామాల్లో 90 ఎకరాలలో ఈ పంటను సాగు చేస్తు న్నారు. సాగులో ఉన్న పంట ప్రస్తుతం కోత దశకు చేరుకుంటుంది.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


ప్రధానోపాధ్యాయుడు అప్పారావుకు వ్యాసరచన ఆహ్వాన ప్రతిని అందిస్తున్న అప్పలనాయుడు

కె.కోటపాడు : ఈ నెల 26 నుండి 29 వరకూ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించను న్నట్టు సత్యసాయి భజన మండలి కన్వీనర్ కన్నూరు అప్పలనాయుడు తెలిపారు. పోటీల నిర్వహిణకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను పాఠశాలలు, కళాశాలలకు మంగళవారం ఆయన అందించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానవత విలువలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 26న డిగ్రీ విద్యా ర్థులకు, 27న ఇంటర్మీడియట్ విద్యార్థులకు, 29న హైస్కూళ్లలో గల 8,9,10 విద్యార్థులకు పోటీలను జరపనున్నట్టు అప్పలనాయుడు తెలిపారు.

వచ్చే ఏడాదికల్లా పంటలకు కోల్డ్ స్టోరేజి సదుపాయం


సమావేశంలో వార్షిక ప్రగతి నివేదికను విడుదల చేస్తున్న దేముళ్లు, తదితరులు

కృషి ఫల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు దేముళ్లు

కె.కోటపాడు : పంటల సాగుకాలంలో రైతులకు సకా లంలో మేలైన సాగు సూచనలను అందించడంలో కృషి ఫల ఉత్పత్తిదారుల సంఘం రైతుకు తోడ్పా టుగా ఉంటుందని సంఘం అధ్యక్షుడు బండారు దేముళ్లు అన్నారు. కృషి ఫల రైతు ఉత్పత్తిదారుల సంఘం నాలుగో వార్షికోత్సవ సమావేశాన్ని గొం డుపాలెంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో దేముళ్లు మాట్లాడుతూ కృషి ఫల ఉత్పత్తిదారుల సం ఘంలో మండలానికి చెందిన 20 గ్రామాలకు చెం దిన 425 మంది సభ్య రైతులు ఉన్నట్టు తెలిపారు. ఈ సంఘానికి ఉద్యానవన శాఖ మంజూరు చేసిన రూ.11 లక్షల నగదుతో పాటు రైతుల వాటా రూ.4 లక్షల నగదును కలిపి రూ.15లక్షలతో భవన నిర్మాణం జరిపినట్టు తెలిపారు. ఈ భవనంలో వచ్చే ఏడాదికి కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేసే దిశగా చర్య లను తీసుకోనున్నట్టు ఆయన తెలిపారు. తద్వారా పంటలకు మద్దతు ధర లేని సమయంలో కోల్డ్‌స్టో రేజీలో పంటను భద్రపర్చవచ్చునన్నారు. పంటకు మద్దతు ధర లభించినప్పుడు అమ్మకం చేయడం ద్వారా రైతు నష్టపోయే పరిస్థితి ఉండదని అన్నారు. గత ఏడాది వార్షిక నివేదిక పత్రాలను రైతులకు అం దించారు. కార్యక్రమంలో సబ్బవరంకు చెందిన జాగృతి ఎఫ్‌పీవో మేనేజింగ్ డైరెక్టర్ సుజాత, సర్పం చ్ బండారు కనక మల్లీశ్వరి, ఎంపీటీసీ వంటాకు నారాయణమ్మ, మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, వంటాకు రెడ్డి నాయుడు పాల్గొన్నారు.

జీడి తోటల్లో గొప్పుల తవ్వకాలు


జీడి తోటల్లో గొప్పుల పనులు చేస్తున్న రైతు కూలీలు

రోలుగుంట: మండలంలో వరి తరువాత రైతులను ఆదుకునేది జీడితోటలే. మండలంలో సుమారుగా 1580 హెక్టార్ల పైబడి జీడి తోటలున్నాయి. వీటికి ప్రతి ఏడాది సెప్టెంబర్ నెలలోనే మొక్కల వద్ద గొప్పు తవ్వకం పనులు చేయిస్తారు. వారం రోజు లుగా ఒక మోస్తరు వర్షాలు పడడంతో భూముల్లో తడులు ఏర్పడ్డాయి. దీంతో రైతులు యూరియా, సూపర్, పోటాష్ సమకూర్చుకొని జీడితోటల్లో చెట్టుచుట్టూ పారలతో తవ్వకం పనులు చేసి రసా యనిక ఎరువులు జల్లుతున్నారు. ఫిబ్రవరికల్లా పిందె కడుతుందని రైతులు చెబుతున్నారు.